విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 13, ఫిబ్రవరి 2025 | 8 పేజీలు

రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించండి

రీ సర్వే పైలెట్ ప్రాజెక్టును పరిశీలించిన సబ్ కలెక్టర్ వైకోమ్ నదియాదేవి

విశాలాంధ్ర -సుండుపల్లె : మండల వ్యాప్తంగా వి సర్వేలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎక్కువ సమస్యలు ఈ మండలం నుండి ఎక్కువగా ఉన్నాయని సర్వేలో రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మండలంలోని అన్ని గ్రామాల రెవెన్యూ అధికారులపై రాజంపేట సబ్ కలెక్టర్ వైకోమ్ నదియా దేవి ఆగ్రహం వ్యక్తం చేశారు బుధవారం రీ సర్వే పైలెట్ ప్రాజెక్ట్ ముదుంపాడు గ్రామపంచాయితీలో తహసీల్దార్ దైవాధీనం, సర్వేర్లు రెవెన్యూ అధికారులతో కలిసి ఆమె పర్యటించారు,168 సర్వేనెంబర్ లోగల భూములను ఫ్రీ సర్వే జరుగుతుండడంతో అదే గ్రామానికి చెందిన రైతులు కందుల వెంకటరమణ షేక్ షంషేర్ భాష,కంచన

-5లో

విధులకు దుమ్మా..!

ఏడుగురు పంచాయతీ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

వివరణ కోరిన ఎంపిడిఓ.

విశాలాంధ్ర–గాలివీడు: విధులకు దుమ్మా కొట్టిన 7 గురు పంచాయతీ కార్య దర్శులు, విఆర్వోలు,ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ను వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఎంపిడిఓ జవహర్ బాబు తెలిపారు.బుధవారం సచివాల యాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన ఎంపిడిఓ చాలాచోట్ల సచివాల యం సిబ్బంది ముందస్తు అనుమతులు లేకుండా గైర్హాజరు అవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మం డలంలో వివిధ సచివా లయాలకు సంబం ధించి గైర్హాజరు అయిన వారు ఎస్.రసూల్ భాషా - పంచాయతీ

-4లో

అధికారులపై

ఒత్తిడి

- అధికార, పాలకపక్షం మధ్య నలుగుతున్న వైనం

- దిక్కు తోచని స్థితిలో సెలవు పై వెలుతున్న ఉద్యోగులు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థ లో విధులు నిర్వహిస్తున్న అధికారులు అధికారపక్షం- పాలక పక్షం మధ్య నలిగిపోతున్నారు. అధికారపక్షంలో ఉన్నాం మా వాళ్లు చెప్పారు ఇలా చేయాలంటూ కొంతమంది అధికారులను ఒత్తిడి తెస్తున్నప్పటికీ మరి కొంతమంది ఎలా చేస్తావు అంటూ అధికారులను ఇబ్బంది పెడుతున్నారు. కరవమంటే కప్పకు కోపం వదలమంటే పాముకు కోపం లా మారింది గత ప్రభుత్వంలో చేసినటువంటి అవకతవకలు ఏమైనా ఉంటే చెప్పాలంటూ అధికారులను ఒత్తిడి చేస్తున్నట్టు తెలుస్తుంది. ఎటు చెప్పలేని స్థితిలో కొంతమంది అధికారులు సెలవు పెట్టి వెళ్ళేందుకు సిద్ధమవుతున్నారు. ఇంజనీరింగ్ విభాగంలో గతంలో ఎన్ని నిధులు వచ్చాయి ఎంత ఖర్చు చేశారంటూ అధికారులను బెదిరిస్తున్నారు. అంతేకాకుండా నగరపాలక సంస్థలో గత ప్రభుత్వంలో ఎక్కువ మొత్తంలో స్టేషనరీ, కంప్యూట ర్లు, ప్రింటర్లు, ఇటువంటి టెండర్లు లేకుండా ఇష్టానుసారంగా కొనుగోలు చేశారంటూ బెదిరిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కొనుగోలు చేసిన కంప్యూటర్ , ప్రింటర్ లు కొనుగోలు చేసిన మొత్తం ఎంత అనే విషయం త్వరలో ఒక నాయకుడు ఇన్ఫర్మేషన్ యాక్ట్

-4లో

అతి త్వరలో పులివెందులలో..

వైసిపి ఖాళీ

సైకిలెక్కేందుకు సిద్ధంగా కౌన్సిలర్లు

ఇప్పటికే ఇరువురు టిడిపి గూటికి

టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

విశాలాంధ్ర–పులివెందుల: పులివెందుల పట్టణములో అతి త్వరలో వైసిపి ఖాళీ కాబోతోందని, అందుకు సైకిలెక్కేందుకు కౌన్సిలర్లు కూడా సిద్ధంగా ఉన్నారని పులివెందుల అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి స్పష్టంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే షాహిదాతో పాటు బుధవారం 13వ వార్డు కౌన్సిలర్ కౌన్సిలర్ రంగనాయకులు టిడిపిలో చేరారన్నారు. మిగిలిన కౌన్సిలర్లు కూడా టిడిపి వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. తమ నాయకత్వంలో పులివెందుల నియోజకవర్గం

-4లో

నాణ్యతే ప్రామాణికంగా

పిజిఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

వార్త-5లో

- అర్జీల పరిష్కారంలో వేగం.. నాణ్యత రెండు ముఖ్యం
- విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కర్నూలు రేంజ్ డిఐజి

వార్త-4లో

సామాజిక సేవకుడు రమేష్‌కు గౌరవ డాక్టరేట్

విశాలాంధ్ర-మదనపల్లె: పివికె ఫౌండేషన్ చైర్మన్ మర్రిపాటి రమేష్ ఇటీవల సామాజిక సేవా విభాగంలో, భారత్ వర్చువల్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పొందారు. ఈనేపథ్యంలో డాక్టర్ మర్రిపాటి రమష్ ను, స్థానిక భారతీయ అంబేద్కర్ సేన (బాస్) కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానించారు. బాస్ వ్యవస్థాపకుడు పి.టి.ఎం. శివప్రసాద్ ఆధ్వర్యంలో ఈసన్మాన కార్యక్రమం జరిగింది. విశ్రాంత మండల విద్యాశాఖాధికారి ప్రజాకవి పోతబోలు రెడ్డప్ప, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు దేవరింటి నరసిం హులు, జర్నలిస్ట్ చామంచుల శ్రీనివాస్ గౌడ్ లతోకలిసి పి.టి.ఎం శివప్రసాద్ గౌరవ డాక్టరేట్ పొందిన మర్రిపాటి రమేష్ ను శాలువలతో సత్కరించి, పూలమాల వేసి, జ్ఞాపికను బహుకరించి ఘనంగా సన్మానించారు. మర్రిపాటి రమేష్ గత రెండు దశాబ్దాలుగా చేస్తున్న సామాజిక సేవా కార్యక్ర మాలను ఈసందర్భంగా నేతలు కొనియాడారు. గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా తనను ఘనంగా సన్మానించిన బాస్ సంస్థ ప్రతినిధులకు రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బాస్ జిల్లా కన్వీనర్ ముత్యాల మోహన్, ఉద్యమ గాయకుడు సొన్నికంటి రెడ్డెప్ప, బాస్ టౌన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ పఠాన్, నాయకులు బైనేని సురేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి రథోత్సవం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో శ్రీవారి రథోత్సవం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహిం చారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం పట్టణ పురవీధుల గుండా శ్రీవారి ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఏటా శ్రీవారి బ్రహ్మోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన రథోత్సవ కార్యక్రమానికి చేసే సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రథాన్ని లాగేందుకు పురుషులు ఇటు మహిళలు పోటీ పడ్డారు. తొక్కిసలాట జరగకుండా పోలీస్ అధికారు లు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆపదల నుంచి కాపాడాలని, ఆరోగ్యాలు ప్రసాదించాలని దేవదేవుడిని భక్తులు వేడుకున్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర- పులివెందుల: పట్టణ పరిధిలోని చిన్న రంగాపురం సమీపంలో ఉన్న శ్రీ లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో కొమెర పెద్ద కుల్లాయప్ప 9వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు ఆయన భార్య వెంకట లక్ష్మమ్మ, కుమారులు కొమెర వెంకట కుల్లాయప్ప, హరినాథ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులకు అన్నదానం చేయడం ఎంతో ఆనందం ఇచ్చిందని, ప్రతి ఒక్కరు అన్నదాన కార్యక్రమాలు చేసి మానవత్వాన్ని చాటుకోవాలన్నారు. ప్రతి ఇంటిలో జరిగే శుభాకాంక్షలు ఈ విధంగా వృద్ధాశ్రమంలో నిర్వహించడంతో మానవత విలువ పెరుగుతాయని మంచి తృప్తి సంతోషం కలిగిస్తాయని తెలిపారు ముందు ముందు ఆశ్రమం కు మరింత సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు సేవ చేయడమే లక్ష్యంగా తమ వంతు ఈ చిన్న సహాయంగా మానవత్వం తో ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని దేవుడు సహకరిస్తే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కోడళ్ళు శిరీష , లక్ష్మీదేవి మనమరాలు, మనమల్లు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కడప జిల్లా సమితి

విశాలాంధ్ర-కడపరూరల్: ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కడప జిల్లా నిర్మాణ సమావేశం కౌలు రైతు సంఘం కడప జిల్లా అధ్యక్షులు ఎస్. శంకర్ రెడ్డి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆఫీసు నందు నిర్వహించడం జరిగింది. కౌలు రైతు సంఘం జిల్లా నిర్మాణ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాటమ య్య హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాటమయ్య మాట్లాడుతూ ప్రస్తుతం మన రాష్ట్రంలో 70 - 80% వ్యవసాయం కౌలు రైతులే చేస్తున్నారని, కౌలు రైతులకు ఎటువంటి గుర్తింపు లేకపోవడం వలన ప్రభుత్వం నుండి లభించే సాగు సహాయం గాని, పంట నష్ట పరిహారాలు గాని, బ్యాంకు రుణాలు గానీ, ఏవైనా ప్రభుత్వం నుండి లభించేవి పొందలేకపోతు న్నారని, కావున ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు భూ యజమానితో సంబంధం లేకుండా వారిని గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వవలె నని లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని కాటమయ్య హెచ్చరించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వై. ఎస్. ఆర్. కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 22, 23, 24 తేదీలలో భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితిల ఆధ్వర్యంలో జరుగు ప్రాంతీయ కడప, కర్నూల్, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం ఉమ్మడి జిల్లాల ప్రాజెక్టుల మహాసభను జిల్లాలోని రైతులు, కౌలు రైతులు, ప్రజలు అన్ని విధాలుగా సహకరించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘం జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు టి. మనోహర్ రెడ్డి, ఎస్. శంకర్ రెడ్డి, చిలుము గారి పెద్ద పుల్లయ్య, వై . వి. సుదర్శన్ రెడ్డి, ఈ. బాల చంద్రయ్య, పి. చంద్రశేఖర్ రెడ్డి, భద్రయ్య, కొండయ్య, గురవయ్య, మహానంద రెడ్డి, గోశెట్టి రామ్మూర్తి, చిన్నపరెడ్డి, ఎన్. సుబ్బారెడ్డి, జె . చంద్ర ఓబులరెడ్డి, గొంది సురేష్ యాదవ్, సి. కిరణ్ కుమార్ రెడ్డి, , శ్రీనివాసుల రెడ్డి, జయంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతం

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆల యంలో బుధవారం మాఘ పౌర్ణమి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని వేద పండితులు బండాత్మకూరు శివకుమార్ శర్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వ్రతంలో మల్లి కార్జున శెట్టి దంపతులు, గెలివి నాగ సురేంద్ర కుమార్ దంపతులు, మేడ వెంకట కుమార్ దంపతులు, గెలివి శివశంకర్ దంపతులు, ఎంబులూరు నరసింహ ప్రసాద్ దంపతులు, గెలివి నాగేంద్ర శెట్టి దంపతులు పాల్గొని సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని గెలివి మల్లికార్జున శెట్టి, నిర్మలా దంపతులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్, సెక్రెటరీ గెలివి కుమార్, ఆర్యవైశ్య సంఘం మాజీ సెక్రెటరీ మేడ వెంకట కుమార్, గెలివి శివశంకర్, పాల్గొన్నారు.

వేరుశనగ పంటకు నిప్పు

విశాలాంధ్ర-గాలివీడు: మండలపరిధి పూలు కుంట గ్రామం హరిజనవాడకు చెందిన వర్ల నారాయణమ్మ వేరుశనగ పంట గల చేనుకు నిప్పుపెట్టారని బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.సర్వే నంబర్ 699 బీ2 లో రెండు ఎకరాల భూమిలో వేరుశనగ పంట సాగుచేసుకోగా,గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం కంచెగా ఏర్పాటు చేసిన కంపకు నిప్పు పెట్టడంతో వేరుశనగ పంట దగ్ధమయ్యిం దన్నారు. అధికారులు పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఫిర్యాదు మేరకు విచారించి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

బాదడంలో వైసిపి, టిడిపి దొందూ దొందే: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ధరలు,చార్జీలు,పన్నులు పెంచి ప్రజలను బాదడం లో,వైకాపా, టిడిపి దొందూ దొందే అని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి విద్యుత్ వినియో గదారుల పై దాదాపు 25,000 కోట్ల రూపాయల అదనపు భారం మోపిందన్నా రు. రెండు సార్లు ఆర్టీసీ చార్జీలు పెంచి దాదాపు రు 900 కోట్ల అదనపు భారం ప్రయాణి కులపై మోపిందని తెలిపారు. పెట్రోల్, డీజల్ పై అదనపు వ్యాట్, రోడ్డు సెస్ విధించి దాదాపు రు 80,000 కోట్ల అదనపు భారం మోపిందని, చెత్త పన్ను వేసింది. ఇసుక ధర పెంచింది.మద్యం ధర పెంచింది. ఆస్తి పన్ను పెంచింది. ఈ విధంగా జగన్ ప్రభుత్వం దాదాపు 2 లక్షల 40 వేల కోట్ల అదనపు భారం ప్రజలపై మోపిందని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే అదనపు భారం మోపం.ఇంకా తగ్గిస్తాం అని టిడిపి కూటమి ఎన్నికల ముందు,ఎన్నికల సందర్భంగా చెప్పడం తో ప్రజలు నమ్మి ఓట్లు వేశారని, కూటమి అధికారంలోకి వచ్చింది.8 నెలలయింది.బాదుడు కార్యక్రమం ప్రారంభించిందన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రు 15,485 కోట్ల అదనపు భారం విద్యుత్ వినియోగదారుల పై మోపిందన్నారు. గ్రామాలు,పట్టణాలు,నగరాలలో భూములు, స్థలాలు నిర్మాణాలపై ,రేకుల షెడ్లు,మట్టి ఇళ్లపై కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు 20 శాతం పెంచిందన్నారు. ఇటీవలనే మద్యం ధరలు సీసా పై రు 10 పెంచింది.,త్వరలో యూజర్ చార్జీలు వేయబోతోంది. జీఎస్టీ పై 1శాతం వరద సెస్ వేయబోతొంది. బాదుడు కార్యక్రమం తప్పదని ముఖ్య మంత్రి చంద్రబాబే స్వయానా చెప్పారన్నారు. ఇది నమ్మించి మోసగించడమే.మాట తప్పడమే .ఈ విషయమై కూటమి ప్రభుత్వం పునరాలోచించాలని ఆయన సూచించారు.

సీతారామ లక్ష్మణులు ఆదర్శమూర్తులు

విశాలాంధ్ర-వేంపల్లి: సీతారామ లక్ష్మణులు ఆదర్శ మానవులని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు.బుధవారం వీరపు నాయిని పల్లి మండలం గడ్డంవారిపల్లిలో పునర్నిర్మించబడిన పురాతన శ్రీరామ లింగేశ్వర దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ గడ్డం వారి పల్లిలో శ్రీ రామలింగేశ్వర దేవాలయం 136 సంవత్సరాల క్రిందట క్రీస్తు శకం 1889 లో నిర్మించబడిందని అన్నారు.ఒకే శిలలో శ్రీరాముని,సీత,లక్ష్మణుడు విగ్రహాలతో బాటు శ్రీరాముడు శివలింగాన్ని ప్రతిష్టించి వుండడం ఇక్కడి విశిష్టత అన్నారు. ఆలయ ప్రాముఖ్యతను,మాఘ పౌర్ణమి ప్రాముఖ్యతను, గడ్డం వారి పల్లి విశిష్టతను తులసి రెడ్డి గ్రామ ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో నరెడ్డి వాసుదేవ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కేశవ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సూరా రెడ్డి, సదాశివ రెడ్డి, జగన్నాథరెడ్డి, సుబ్బారెడ్డి ,సంజీవరెడ్డి, రవి రెడ్డి ,అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, వినయ్ పాల్గొన్నారు.

శంకరయ్య సేవలు మరువలేనివి...!

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : శంకరయ్య ఉపాధ్యాయ సమాజానికి జీవితాంతం విశేష సేవలు అందించారని ఆయన ఆకస్మిక మరణం తీరని లోటు అని ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లూరు రఘునాథరెడ్డి, రాష్ట్ర సంయుక్తా ఆధ్యక్షులు కే.సురేష్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.బాలగంగారెడ్డి కడప జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాష,సంగమేశ్వర్ రెడ్డి కొనియాడుతూ నివాళులు అర్పించారు. శంకరయ్య కడప పట్టణంలోని హనుమాన్ నగర్ లో ఉన్న ఆయన స్వగృహంలో గుండెపోటుతో మరణించారన్నారు. గత 30 సంవత్సరాలుగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం యస్.టి.యు ద్వారా జిల్లా మరియు రాష్ట్ర సంఘంలో అనేక పదవులు అలంకరించి ఎస్టియు ద్వారా ఉపాధ్యాయులకు అండగా ఉన్నారని అనేక ఉద్యమాల్లో ముందుండి నడిచారని ఆయన ఆకస్మిక మరణం ఎస్టీయు కార్యకర్తలకు నేతలకు తీరని లోటుని బాధాతప్త హృదయాలతో ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా వందలాది మంది ఎస్టియు కార్యకర్తలు నేతలు, ఆంధ్ర పెన్షనర్ పార్టీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏం.శ్రీనివాసులు డి.సుబహాన్, జిల్లా పెంచిన అసోసియేషన్ జిల్లా పెన్షన్ అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షుడు నాయుడు ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



మద్యం ధరలు తగ్గించాలి: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: ఇటీవల కూటమి ప్రభుత్వం పెంచిన మద్యం ధరలను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ పులివెందుల సమన్వయకర్త కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో పెంచిన మద్యం ధరలపై అప్పటి టిడిపి ప్రతిపక్ష నేత చంద్రబాబు విరుచుకుపడ్డా రన్నారు. ఇప్పుడు ఆయన కూడా జగన్ పాలన తరహాలోనే వెళ్తుండడం శోచనీయ మన్నారు. తాము అధికారంలోకి వస్తే మద్యం ధరలు పెంచమని నాణ్యమైన మద్యాన్ని అందిస్తామని అనేక సందర్భాల్లో చంద్రబాబు ప్రగల్భాలు పలికారన్నారు. తీరా అధికారం చేపట్టిన తర్వాత చూస్తే మద్యం ధరలు ఒక్కో సీసా పై పది రూపాయలు చొప్పున పెంచడం దారుణమన్నారు. ఇప్పటికే కరెంటు చార్జీలు పెంచారని తాజాగా మద్యం ధరలు ముందు మరెన్నో వాటిపై పెంచే ఆలోచనలో కూట మి ఉందన్నారు. గత ప్రభుత్వం తరహాలోనే కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుం దన్నారు. ఇప్పటికైనా మద్యం ధరలను, విద్యుత్ ఛార్జీలను తగ్గించా లని లేదంటే ఉద్యమిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరికజేశారు.

జిల్లా కమిటీ సభ్యులుగా సిగి చెన్నయ్య

విశాలాంధ్ర రైల్వేకోడూరు: రాయచోటి ఎన్ జిఒ హోంలో జరిగిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ విస్తృత స్థాయి జిల్లా సమావేశంలో రైల్వే కోడూరు కు చెందిన సిగి చెన్నయ్య ను సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కమిటీ సభ్యులుగా ఏక్రగీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాల పేరుతో ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన చంద్రబాబునాయుడు తన పదవిని కాపాడుకోవడం కోసం మతోన్మాద బిజెపికి ఊడిగం చేస్తున్నాడని తీవ్రంగా విమర్శించారు. పేద, బడుగు, బలహీన వర్గాల వారికి ఇంటి స్థలాలు, సాగుభూములు మంజూరు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు.

న్యాయం అడిగితే అరెస్టు చేయిస్తారా

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో మహిళల కు రక్షణ లేకుండా పోయిందని మాకు న్యాయం కావాలి అని అడిగితే అరెస్టులు చేయిస్తారా అని వైయస్సార్సీపి జిల్లా మహిళా అధ్యక్షురా లు తెలుగు పులి సుబ్బమ్మ, నగర అధ్యక్షురాలు. బండి దీప్తిలు అన్నారు. బుధవారం కడప నగరంలోని వైసిపి పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మో హన్ రెడ్డి హయాంలో మహిళలకు న్యాయం జరిగిందని. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని అన్నారు. ఇటీవల తిరుపతిలో కిరణ్ రాయల్ బాగోతం బయటపెట్టిందని లక్ష్మీ అనే బాధిత మహిళకు 2021 లో చెక్ బోన్స్ కేసు బయటికి తీసి బాధిత మహిళను అరెస్ట్ చేయడం అన్యాయం అన్నారు. బాధ్యత మహిళా నుండి 30 లక్షల నగదు 300 గ్రాముల బంగారం తీసుకొని ఆమె న్యాయం అడిగినందుకు ఆమెను అరెస్టు చేసి జైపూర్ కు పంపడం అన్యాయమని అన్నారు. లక్ష్మీకి న్యాయం జరిగేంతవరకు న్యాయపోరాటానికి సిద్ధపడతామని తెలిపారు.

పారిశుద్ధ్యంను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ కమీషనర్ వి.మల్లి కార్జున పట్టణ పర్యటనలో భాగంగా స్థానిక ఎస్‌సిఇఆర్ కళాశాల(ఆర్ట్స్ కాలేజి) యందు వాటర్ ట్యాంక్ చుట్టూ చెత్త ఎక్కువగా ఉన్నదని సమస్య తెలుపగా అక్కడ పర్యటించి చెత్తను పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రం చేయించారు. అదేవిధంగా శ్రీరాముల పేటలోని శిల్పకళా కళ్యాణ మండపం వెనుక గల కాలువ యందు పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించుటకు సంబంధించిన శానిటేషన్ విభాగం వారికి మరియు ఇంజనీరింగ్ విభాగంకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వి.సుబ్బరాయుడు, ఎస్.నూర్ బాషా పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన ఆరోగ్య సంరక్షణ

డాక్టర్ సయ్యద్ మహమూద్ బాషా

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : నిహార్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, రామయ్య యూనివర్సిటీ బెంగళూరు సౌజన్యంతో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్‌లో గ్రామీణ యువతకు ఆరోగ్య అవగాహనపై ప్రత్యేక సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆరోగ్య నిపుణుడు డాక్టర్ సయ్యద్ మహ మూద్ భాష పాల్గొని, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల ప్రాముఖ్యతపై దృష్టి సారించారు. ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరి హక్కు అయినప్పటికీ, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ఇప్పటికీ ఒక సవాలుగా ఉందన్నారు. తగిన అవగాహన లేకపోవడం, వైద్య వసతుల కొరత, ఆర్థిక పరిమితుల కారణంగా చాలా మంది సరైన సమయంలో వైద్యం పొందలేక పోతున్నారు. గ్రామీణ ప్రజలకు ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పించడం ద్వారా నివారించదగిన వ్యాధులను తగ్గించవచ్చని వివరించారు. టీకాలు, ఆరోగ్య తనిఖీలు, జీవన వ్యాధుల నివారణపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలి పరిశుభ్రత, తాగునీటి ప్రాముఖ్యత, మరియు మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణపై ప్రచారం చేయాలి గర్భిణీ స్త్రీలకు ప్రసవపూర్వ సంరక్షణ, టీకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి. గ్రామీణ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించ చడమే లక్ష్యంగా తీసుకోవాల్సిన చర్యలను వివరించా రు. సమగ్ర వైద్య సదుపాయాలు, అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో గ్రామీణ ఆరోగ్య సంరక్షణను మరింత మెరుగు పరచగలమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నిహార్ హెల్త్ ఫౌండేషన్ ప్రతినిధులు, మరియు గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితులకు ఇచ్చిన పట్టాలకు భూములు చూపించాలి:సిపిఐ

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం: మండలం లోని వారు 2007 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం పలుగు రాళ్లపల్లె దళితులకు 120 మందికి డిఫారం,ఇచ్చి నేటికీ ఆ భూమిని సబ్ డివిజను సర్వే చేసి ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మైదుకూరు ఏరియా కార్యదర్శి పి శ్రీరాములు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం బి.మఠం మండలంలోని పలుగురాళ్లపల్లి దళితులకు చెందిన భూమిని పరిశీలించడం జరిగిం ది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2007 సంవత్సరం లో అప్పటి ప్రభుత్వం పలుగురాళ్లపల్లె దళితులకు డీ ఫారాలు, ఇచ్చి నేటికీ ఆ భూమి ని సర్వేగాని సబ్ డివిజన్ గాని చేసి ఇవ్వక పోవడం దారుణమని అనేక దఫాలుగా రెవెన్యూ అధికారులకు మొరపెట్టుకున్న ఇంతవరకు స్పందించలేదని ఆయన వాపోయారు. గత నెలలో జరిగిన రెవెన్యూ సదస్సులలో తాహశీల్దార్ కు మొరపెట్టుకోగా ఆయన ఒక నెల గడువు ఇవ్వడం జరిగింది. గడువు పూర్తయిన కూడా ఇంతవరకు రెవెన్యూ అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడం బాధాకరం అని ఆయన అన్నారు అదేవిధంగా బి.మఠం మండలంలో భూ కబ్జాదారులు వందల ఎకరాలు ఆక్ర మించి కాసుల కుమ్మరి స్తే రాత్రికి రాత్రి ఆన్ లైన్ ఈ పాసుపుస్తకము లు తెప్పించే ఈ అధికారులు డి ఫారాలు ఇచ్చి దాదాపు 20సంవత్సరాలు పైబడిన ఇంతవరకు వారి నీ కనికరించకపోవడం వెనుక అంతర్వేమేమిటో తెలియడం లేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి వారి పట్టాలకు భూముల సబ్ డివిజన్ చేసి ఇవ్వాలన లేనిపక్షంలో భూములు ఇచ్చేంతవరకు ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి హృదయనాథ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షావలి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పీరయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి నారాయణ, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

భూఆక్రమణలను అరికట్టాలి

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం: మండలం లోని గంగిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన అంకిరెడ్డి పల్లె, రామిరెడ్డి లక్ష్మిరెడ్డి అదే గ్రామానికి చెందిన మేక లక్ష్మయ్య భూమి సర్వే నెంబర్ 54/5ఏ నెంబర్లు మొత్తం ఒక్కఎకరా 58 సెంట్లు మేక లక్ష్మయ్య తన అన్న మేక రామయ్య ఉమ్మడి రాసిన భూమిలో మేక లక్ష్మయ్య అనే అతను 40 భూమినిసెంట్లు తన అవసర నిమిత్తం కొరకు అంకిరెడ్డి పల్లె రామసుబ్బమ్మకు విక్రమించారు. రామసుబ్బమ్మ పేరుతో రిజిస్ట్రేషన్ ఆన్ లైన్ కూడా చేయించడం జరిగింది. అయితే మరో కొంత భూమి 38 సెంట్లు అదనంగా అంకిరెడ్డి పల్లె, రామిరెడ్డి లక్ష్మిరెడ్డి లక్ష్మయ్య చేత దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకొని భూమిని మొత్తం 76 సెంట్లు రిజిస్ట్రేషన్ అయినట్లుగా చేశారని తనను బద్వేల్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు తీసుకెళ్లి వ్యవసాయానికి ట్రాక్టర్ ఇప్పిస్తామని మాయ మాటలు చెప్పి సాక్షి సంతకం నుండి భూమి తన రామ సుబ్బమ్మపేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకోవ డం జరిగిందని ఇటు వల్ల భూ సర్వేలో వాస్తవాలు బయటపడి ఉన్నాయని వారిని అడుగుతే తనపై దౌర్జన్యం నాపై కుటుంబ సభ్యులు నా కుమారులపై భార్య సుబ్బమ్మ దౌర్జన్యాలు చేస్తూ నీ దిక్కున కాడ చెప్పుకో పో మీరు నాకు రిజిస్ట్రేషన్ చేశారని దౌర్జన్యాలు చేస్తున్నారని మాకు న్యాయం జరిగే విధంగా చూడాలని అధికారులను మీడియాను వాపోతున్నాము ఇప్పటికైనా అధికారులు భూ అక్రమాలను దౌర్జన్యాలను అరికట్టి మాకు న్యాయం చేయాలని కోరుకుంటున్నామని మేక సుబ్బమ్మ మేక నాగేంద్ర నాగార్జున కోరుకుంటున్నారు.

కుక్కల దాడిలో పొట్టేళ్ళు మృతి

విశాలాంధ్ర- గాలివీడు: మండలంలోని నూలివీడు పంచాయితీ ఆవుల రెడ్డి గారి పల్లె వాసి నరసింహారెడ్డికి చెందిన ఐదు పొట్టేళ్లపై కుక్కలు దాడి చేయడంతో అవి మృతి చెందినట్లు బాధితుడు పేర్కొన్నారు. బాధితుని కథనం మేరకు వివరాల్లోకి వెళితే నరసింహారెడ్డి గత సంవత్సరాల నుంచి పొట్టేళ్లను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజువారి కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయంత్రం వరకు పొట్టేళ్లను మేపుకొని తిరిగి ఇంటి సమీపంలోని దొడ్డిలో తోలానని తెలిపాడు. మంగళవారం రాత్రి కొన్ని కుక్కలు పొట్టేలు ఉన్న దొడ్డిలోకి దూరి ఐదింటి మీద దాడి చేసి చంపేశా యని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బుధవారం ఉదయం పొట్టేలు దొడ్డిలోకి వెళ్లి చూడగా ఐదు మృత్యువాత పడినట్లు పేర్కొన్నారు. ఒక్కొక్క పొట్టేలు విలువ రూ.15000 వరకు చేస్తుందని తెలిపారు.

ఉద్యోగ ప్రకటన

ప్రొద్దుటూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్, ప్రొద్దుటూరు నందు ఖాళీగా ఉన్నటువంటి పోస్టుకు తాత్కాలిక ప్రాతిపదికన ఈ క్రింది ఉద్యోగము భర్తీ చేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.

1. అటెండర్ పోస్టు -1

అటెండరు పోస్టుకు ఇంటర్‌మీడియట్ పాస్ అయి వయస్సు 31.01.2025వ తేదీ నాటికి 35 సంవత్సరములోపు ఉండవలెను. పై అర్హతలు గల అభ్యర్థులు 18-02-2025వ తేదీ లోపున ప్రొద్దుటూరు కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ C.E.O గారికి దరఖాస్తు పంపవలెను. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను స్టాఫ్ సెలక్షన్ కమిటీ ద్వారా ఇంటర్వ్యూ జరిపి ఎంపిక కాబడిన అభ్యర్థికి నియామకము ఉత్తర్వులు ఇవ్వబడును. ఎంపిక కాబడిన అభ్యర్థి 1 సంవత్సరం ప్రొబేషన్ కాలము పూర్తి చేయవలెను. ప్రొబేషన్ కాలములో అటెండరుకు రూ.5,320/- బేసిక్ వేతనము మరియు వీటిని D.A. మరియు H.R.A ఇవ్వబడును.

ఎంపిక విభాగము:-

అభ్యర్థిని ఎంపిక చేయు విధానములో స్టాఫ్ సెలక్షన్ కమిటీదే తుది నిర్ణయం.

దరఖాస్తులు సమర్పించవలసిన చిరునామా:-

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
ది ప్రొద్దుటూరు కోఆపరేటివ్ టౌన్‌బ్యాంక్ లిమిటెడ్
డోర్‌నెం. 10/650, కె.కె. స్ట్రీట్,
ప్రొద్దుటూరు- 516 360
వైఎస్ఆర్ కడపజిల్లా

ఇట్లు
బి.వి.సుబ్బారెడ్డి,
అధ్యక్షులు,
ప్రొద్దుటూరు కో-ఆపరేటివ్
టౌన్‌బ్యాంక్ లిమిటెడ్,
ప్రొద్దుటూరు

పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కర్నూలు రేంజ్ డిఐజి

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ను కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడును కలిసి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. పెండింగ్ కేసుల వివరాలు, స్టేషన్ రికార్డుల నిర్వహణ, స్టేషన్ పరిధిలోని నేరాల సంఖ్య, స్టేషన్ పరిధిలోని శాంతి భద్రతల పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ , ఈ చలాన్ ల పెండెన్సీ ని తగ్గించే విధంగా చూడాలన్నారు. డీఐజీ వెంట జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)యం.వెంకటాద్రి, రాయచోటి రూరల్ ఇన్స్పెక్టర్ ఎన్. వరప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ పి.రాజా రమేష్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ తులసిరామ్, రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు నరసింహారెడ్డి, అబ్దుల్ జహీర్, శ్రీనివాస్ నాయక్ ఉన్నారు.

..వైసీపీ ఖాళీ

(మొదటి పేజీ తరువాయి) ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పులివెందుల మున్సిపాలిటీలో ఇటీవల నీటి అవసరాల కోసం ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. క్రిస్మస్ ,జనవరి, సంక్రాంతి పండుగ లో క్రిస్టియన్ కాలనీ, గుంత బజార్, బాకరాపురం పలు వార్డులలో, నీళ్ల రాక తీవ్ర అవస్థలు పడ్డారని తెలిపారు. ఈ విషయమై తాము స్పందించి వారి నీటి అవసరాలను తీర్చామన్నారు. మున్సిపాలిటీ పాలక వర్గం తమది కానప్పటికీ ప్రజలకోసం ముందుకు నడుస్తు న్నామన్నారు. మాజీ ముఖ్యమంత్రి నియోజకవర్గమైనప్పటికీ ఇక్కడ రోడ్ల సమస్యలు నీటి సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని ఎలాంటి అభివృద్ధి జరగలేదని పార్టీపైనా జగన్‌పైనా నమ్మకం లేకనే బీటెక్ రవి నాయకత్వంపై నమ్మకంతో తాము పార్టీలో చేరామని కౌన్సిలర్లు ఈ సందర్భంగా తెలిపారు. రానున్న రోజుల్లో భారీ ఎత్తున చేరికలు ఉంటాయని మరి కొద్ది రోజుల్లో పులివెందుల నియోజకవర్గంలో వైసిపి పార్టీ ఖాళీకావడం ఖాయమన్నా రు. తండ్రీకొడుకులు ముఖ్యమంత్రులుగా చేసినా పులి వెందులకు ఒరిగింది ఏమీ లేదన్నారు.. రోడ్లు అధ్వాన పరిస్థితిలో ఉన్నాయని అనేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. బోర్లు వేసి తాగునీటి సమస్య తీరుస్తున్నా మని.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇక్కడ ఎలాంటి వసతులు కావాలో ప్రజలు ఏమి కోరుకుంటున్నారో అవన్నీ నెరవేరుస్తామన్నారు బీటెక్ రవి ఈ సందర్భంగా హామీనిచ్చారు.

విధులకు డుమ్మా

(మొదటి పేజీ తరువాయి) కార్యదర్శి- పూలుకుంట(ఫిబ్రవరి 3 ,2025 నుండి గైర్హాజరు సచివాలయం మూసివేశారు),జె.మదన్ మోహన్-పంచా యతీ కార్యదర్శి గుండ్లచెరువు (డిసెంబర్ 28, 2024 నుండి అనుమతి లేకుండా గైర్హాజరు), ఏ.భార్గవి-వీఆర్వో,పూలుకుంట అరవీడు(ఫిబ్రవరి 7, 2025 నుండి అనుమతి లేకుండా గైర్హాజరు,సర్వేల పట్ల నిర్లక్ష్యం), పి.జ్యోతి-జిఎఎస్ కె, పూలుకుంట(నవంబర్ 30,2024 నుండి ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరు), కె.లావణ్య- ఇంజనీరింగ్ అసిస్టెంట్, పూలుకుంట (డిసెంబర్ 20,2024 నుండి ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరు),కె.వి సుధాకర్-వీఆర్వో, గరుగుపల్లి (సర్వేలకు సహకరించడం లేదు),టీ.ఎస్ యశోధమ్మ-వీఆర్వో,గుండ్లచెరువు(సర్వేలకు సహకరిం చడం లేదు) వీరు ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా సచివాలయాలను వదిలి విధుల పట్ల నిర్లక్ష్యంగా గైర్హాజరు అవ్వడంపై రెండు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆయన నోటీసుల్లో పేర్కొన్నారు.

అధికారులపై ఒత్తిడి

(మొదటి పేజీ తరువాయి) ద్వారా అడగనున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా గత కమిషనర్ ఉన్నప్పుడు ఫర్నిచర్ కొనుగోలు లో కూడా ఇన్ఫర్మేషన్ యాక్ట్ అడిగే యుచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ అటు అధికార పక్షం పాలక పక్షం మధ్య ఇబ్బందులలో నగరపాలక సంస్థ సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది.

గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి నిర్వీర్యం

టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: గత ప్రభుత్వం హయాంలో దాదాపు 10 ఏళ్లు అధికారంలో ఉండి కడప అభివృద్ధిని ఇలానిర్వీర్యం చేసి, కార్పొరేషన్ ను అవినీతిమయంగా మార్చారని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్ లోని ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడపను అన్ని విధాల అభివృద్ధి చెందాలని, నీతివంతమైన పాలన కోసం మాధవిని కడప ప్రజలు గెలిపించారని చెప్పారు. 2005లో మున్సిపాలిటీగా ఉన్న కడప కార్పొరేషన్ గా ఏర్పడిందని, ఆనాటి నుండి ఈనాటి వరకు కార్పొరేషన్ లో అవినీతి కంపు కొడుతుందన్నారు. అవినీతిపై మేము చేస్తున్న దాడి లో వారి అవినీతి బయటపడుతుందని, వారిరువురూ నాయకులు గగ్గోలు పెడుతున్నారని అన్నారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా మంచి నీటి పథకాన్ని చంద్రబాబు ప్రవేశపెడితే పాఠశాలల్లో మంచినీటి లో అవినీతి చేశారని ఆయన విరుచుకుపడ్డారు. ఆర్వో ప్లాంట్లకు వాల్టా అనుమతులు తీసుకున్నారా అని ఆయన ప్రశ్నించారు. కడపకు నీటి సమస్యను తీర్చే అందుకు ఎమ్మెల్యే మాధవి సీఎం దృష్టికి తీసుకెళ్లారని అన్నారు. కడపలో కార్పొరేష న్కు తగ్గ వసతులు ప్రజలకు కల్పించబడలేదని, గోళ్లు సరిగా లేవని, కడప ను అన్ని విధాల అభివృద్ధి చేయాల్సి ఉందన్నా రు. అక్రమ నిర్మాణాలపై, లేఅవుట్లపై చర్యలు తప్పవని ఆయన తెల్పి చెప్పారు. ప్రైవేటు స్థలాలు ఆక్రమిం చుకున్నారని తమ వద్ద బాధితులు మొరపెట్టుకున్నారని అన్నారు. విష సంస్కృతి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని, వాటికి భయపడే ప్రసక్తి ఉండదన్నారు. ప్రజలు అభివృద్ధికి సహకరించి, అవినీతిని తన్ని తరిమేయాలని ప్రజలకు సూచించారు. శాశ్వతంగా నీటి సమస్యను పరిష్క రించే దిశగా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, ఆయన ఆమోదించారని చెప్పారు. అనంతరం మేఘ ఉద్యోగ మేళ గోడ పత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్యనారాయణ రావు, మన్సూర్ అహ్మద్, బొజ్జ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

అవసరమైన ప్రతి పేదవాడికి ఎంఆర్ఐ, సిటీ స్కాన్లు చేయాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అవసరమైన ప్రతి పేదవాడికి ఎంఆర్ఐ మరియు సిటి స్కాన్లు చేయాలని ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష పేర్కొ న్నారు. బుధవారం నాడు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎంఆర్ఐ మరియు సిటి స్కాన్ గదులను పరిశీలించి స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. ఎంఆర్ఐ మరియు సిటి స్కాన్లపై ఆంక్షలు పెట్టడం సబబు కాదన్నారు. కేవలం ఆర్థో డాక్టర్ ఈ స్కానింగులకు రెఫర్ చేయాలనేది సబబు కాదని, సూపరిండెంట్‌కు స్కానింగులకు రెఫర్ చేసే అధికారం ఇవ్వాలని, అత్యవసరాల్లో ఏ డాక్టర్ అయినా రెఫర్ చేసే అధికారం ఇవ్వాలన్నారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి అనేక నియోజకవర్గాల నుండి రోగులు వస్తారని, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూ రు, పులివెందుల, కమలా పురం నుండి వైద్యం పేద ప్రజలు వస్తారని తెలిపారు. గత వారం రోజుల నుండి ఈ స్కానింగుల మీద ఆంక్షలు పెట్టడంతో అనేక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చాలా మంది రోగులు గంటల తరబడి వేచి చూసి చివరికి స్కానింగులు జరగక వెనుతిరిగి వెళ్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అంటే ప్రజల ఆసుపత్రి అని, అలాంటిది ప్రజలు వాడుకుంటే ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏంటని ప్రశ్నించారు. పేద ప్రజలకు ఇబ్బంది కలగకుండా యదావిధిగా స్కానింగులు నిర్వహించాలని హాస్పిటల్ సూపరిండెంట్ గారిని డిమాండ్ చేశారు. ఈ సమస్య ఇలానే కొనసాగితే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని, అవసర మైతే డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అమరావతి, అలాగే హెల్త్ మినిస్టర్ దృష్టికి కూడ తీసుకువెళ్తానని తెలిపారు.

కన్నుల పండుగ సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర -ఒంటిమిట్ట : రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండరాముని పౌర్ణమి కళ్యాణం బుధవారం కన్నుల పండుగ జరిగింది స్వామివారి కళ్యాణానికి హాజరైన భక్తులు తన్మయంతో తిలకించారు శోభాయమనంగా ముస్తాబ్ చేసిన సీత రాముల విగ్రహాలను కళ్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు అరటి పిలకలు విద్యుత్ దీపాలతో శోభాయమానంగా కళ్యాణ వేదికను ఏర్పాటు చేశారు రాములోరి కళ్యాణానికి సంబంధించి ముందుగా భగవత్ విజ్ఞాపనం సభ అనుజ్ఞ లోక కళ్యాణ కోసం సంకల్పం చేయించారు పుణ్య ఆవాచనం తర్వాత రక్షాబంధన్ యజ్ఞోప విత ధారణ వర పేషణం (కన్యావరణం) మధు పర్క చనం చేశారు మహా సంకల్పం అనంతరం కన్యాదానం చేసి సీతా రామచంద్రుల ప్రవర్తను చదివారు రాములవారి వంశ స్వరూపాన్ని స్తుతించారు సీతారాముల తలమీద జీలకర్ర బెల్లం నుంచి వేద మంత్రాలు మధ్య కళ్యాణ్ వేడుక నిర్వహించారు తర్వాత మంగళాష్టకం చూర్ణిక పఠించి మాంగల్ సూత్ర పూజ మంగళ సూత్రధారణ అచ్చుతారోపణం చేపట్టారు స్వామి నివేదన వేద స్వస్తి మహాదా శిర్వాచనంతో కళ్యాణం నిర్వహించారు కళ్యాణ ఘట్టాన్ని అర్చకులు వీణ రాఘవాచార్యులు శ్రావణ్ కుమార్ పవన్ కుమార్ శాస్త్రోత్తంగా కళ్యాణ వేడుకను నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

ఘనంగా శ్రీమాతంగమహర్షి మరియు శ్రీ సంత్ రవిదాస్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -ఒంటిమిట్ట: ఆది జాంబవ ధర్మ రక్షా సమితి మరియు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిరెండో అయోధ్య ఒంటిమిట్ట ఏకశిలా నగరం శ్రీ కోదండ రామస్వామి పుణ్యక్షేత్రం లో తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో భారతదేశంలోనే మొట్ట మొదటిసారిగ 50 అడుగుల ఆది జాంబవంతుని విగ్రహా మూర్తిని శ్రీ కోదండరామ స్వామి కళ్యాణమంటప సమీపంలో ప్రతిష్ఠించినారు. ఈ ప్రాంగణంలో సాక్షాత్తు శక్తి స్వరూపిణి అయిన పార్వతి దేవిని తన కుమార్తెగా జన్మించమని కోరిన మాదిగల కులగురువు అయినటువంటి శ్రీ మాతంగ మహర్షి మరియు కాశీ పట్టణంలో చర్మకార వృత్తిలో జన్మించి నేడు దైవంగా పూజింపబడుతున్న శ్రీ సంత్ రవిదాస్ గారి జయంతులను మాఘమాసం పౌర్ణమి నాడు దేశవ్యాప్తంగా ఉత్సవాలను జరుపుకుంటారు. అందులో భాగంగా ఒంటిమిట్ట ఏకశిలా నగరం నందు ఆది జాంబవ ధర్మ రక్షా సమితి ప్రాంత ప్రముక్ ఆది కర్రి లింగ గాండ్ల నాగభూషణం మరియు ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం తేదీన జయంతి ఉత్సవాలను కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించినారు, ముందుగా ఆది జాంబవంతుని విగ్రహానికి అర్చకుల ద్వారా పూజలు నిర్వహించి కులగురువు అయినటువంటి మహర్షికి శ్రీ సంత రవిదాస్ గారి చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. కార్యక్రమానికి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ సభ అధ్యక్షులుగా నిర్వహించారు. భగవత్ ప్రాప్తికి కులం జననం ప్రధానం కాదని ఉత్తమమైన భక్తి మార్గము ఒక్కటే దైవ నామ స్మరణకు దివ్య మంత్రమని దానికి అందరూ అర్హులేనని శ్రీ రవిదాస్ అన్నారు. ముఖ్య అతిథులుగా శ్రీమాతంగ మహాపీఠా పీఠాధిపతులు పూజ్య ఆది శ్రీ నూకల రవీంద్ర స్వామిగారు మాట్లాడుతూ మాతంగ మహర్షి సొంత రవిదాస్ జన్మ దిన వేడుకలను దేశవ్యాప్తంగా ఈరోజు జరుపుతున్నారని ఇందులో భాగంగా నేడు ఒంటిమిట్టలో నిర్వహిస్తు న్నామని ఆయన తెలియ జేశారు. కార్యక్ర మంలో రాయలసీమ జిల్లాల వ్యాప్తంగా మాదిగ కుటుంబాల సమేతంగా పాల్గొన్నారు. అంటరానితనం నిర్మూలనకు ప్రభుత్వాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా నిర్మూలన జరగడం లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మా చరిత్రను మేమే బయటికి తెస్తాం మేము ఎవరికీ తక్కువ కాదు మా చరిత్ర మాకు తెలియక ఇతరులు చెప్పే అసత్యాలు నిజమే నని నమ్మి మోసపోయాం. సృష్టికి మూలపురుషులమైన మేము అంటరానివారం ఎలా అవుతామని దండు వీరయ్య మాదిగ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆది జాంబవ ధర్మ రక్ష సమితి ప్రాంత కార్యదర్శి బైని నాగయ్య అర్చకులు మురుగన్ స్వామి చిరంజీవి స్వామి ఓబులేసు స్వామి ఎం సి ఈ ఎఫ్ పెదనపాడు శివరాం మాదిగ పుట్టపర్తి జిల్లా నుండి డాక్టర్ లక్ష్మీనారాయణ గారు శ్రీనివాసులు మాదిగ శాంతరాజు అంజి కర్ణాటక నుంచి కట్టప్ప గారు దండు ఓబులమ్మ కె విజయలక్ష్మి కే రాధమ్మ మద్దమ్మ జయలక్ష్మి ప్రొద్దుటూరు మండల ఉపాధ్యక్షులు చాపాటి బాల నరసింహులు ఆర్ఎస్ఎస్ కండ కార్యవాక్ పి వేణుగోపాల్ రాజు నరవకట్టపల్లె మాజీ ఉపసర్పంచ్ బండెల నాగరాజు జగదీష్ కుమార్ రాయలసీమ జిల్లాల నుండి కుటుంబ సపరివార సమేతంగా. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట చెరువు ప్రెసిడెంట్ పాటూరు గంగిరెడ్డి బిజెపి మాజీ మండలాధ్యక్షుడు బాలరాజు శివరాజు. పేరూరు కొండయ్య. కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

నాణ్యతే ప్రామాణికంగా పిజిఆర్ఎస్

దరఖాస్తులను పరిష్కరించాలి

అర్జీల పరిష్కారంలో వేగం.. నాణ్యత రెండు ముఖ్యం
విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-మదనపల్లె:-నాణ్యతే ప్రామాణికంగా పిజిఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మదనపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టరు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిసెంబర్ 6 నుంచి జనవరి 8 వరకు మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో భాగంగా భూ సమస్యలపై ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారం ప్రగతిపై తహసీల్దార్, ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓ, విఆర్ఏలతో సమీక్షించారు. ఇందులో భాగంగా.. రెవెన్యూ శాఖకు సంబంధించి భూమి సమస్యలపై సదస్సులో వచ్చిన మొత్తం అర్జీలు ఎన్ని, పరిష్కరించినవి ఎన్ని, పెండింగ్లో ఉన్నవి ఎన్ని అని తాసిల్దార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పిజిఆర్ఎస్ లో 11వేల దరఖాస్తులు వచ్చాయని, ఇందులో ఇప్పటివరకు 5వేల దరఖాస్తులను పరిష్కరించారని తెలిపారు. మిగిలిన దరఖాస్తులను అత్యంత నాణ్యతతో వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని,దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా ముఖ్యమంత్రి వర్యులు ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల స్పందన కూడా తెలుసుకుంటున్నారని తెలిపారు. అర్జీదారునికి నేరుగా ఫోన్ చేసి వీఆర్వోలు రెవిన్యూ సిబ్బంది మీ దగ్గరికి వస్తున్నారా, వస్తే క్షేత్రస్థాయిలో విచారణ చేస్తున్నారా, ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తున్నారా అని ప్రశ్నలు వేస్తున్నారు. దరఖాస్తుల పరిష్కారంలో బాగా వెనకబడిన మండలాలలో మదనపల్లి కూడా ఒకటన్నారు. మదనపల్లి మండలంలో సర్వే తో కలిపి మొత్తంగా 1361 దరఖాస్తులు వచ్చాయని, అయితే గత 60 రోజుల్లో కేవలం 285 దరఖాస్తులు 20శాతం మాత్రమే రెవిన్యూ సిబ్బంది పరిష్కరించారన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో కొత్తపల్లి వీఆర్వో 80 శాతం, వేంపల్లి, పోతపోలు మంచి ప్రగతి సాధించారని, కోళ్ల బైలు, పొన్నుటి పాలెం, వెంకప్ప కోట, కోటవారిపల్లి, బికేపల్లి, మాలెపాడు వీఆర్వోలు వెనుకబడి ఉన్నారని, దాదాపు రెండు నెలల సమయం ఉన్నా కూడా అతి తక్కువ ప్రగతి సాధించారు. ఎవరైతే ప్రగతి లక్ష్య సాధనలో వెనుకబడిన వారిని మండలంలో ఇతర ప్రదేశాలకు పంపాలని తాసిల్దార్ కు సూచించారు. అక్కడ కూడా వారు విధులలో నిర్లక్ష్యం చూపితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే బాగా పనిచేసిన వారిని లక్ష్యంలో వెనుకబడిన ప్రాంతాలకు పంపి అక్కడ కూడా ప్రగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు సూచించారు. దరఖాస్తులు పరిష్కారాన్ని నామమాత్రంగా చేయకుండా.. క్షేత్రస్థాయిలో విచారణ చేసి.. అత్యంత నాణ్యతతో వేగంగా పరిష్కరించడమే ధ్యేయం కావాలన్నారు. అదే సమయంలో అర్జీల పరిష్కార శాతం కూడా పెరగాల్సి ఉందన్నారు. అర్జీదారుతో తప్పనిసరిగా మాట్లాడాలని, అప్పుడే నాణ్యమైన పరిష్కారం లభిస్తుందని సూచించారు. మండలంలో ప్రభుత్వ భూములను ఎక్కడైనా ఆక్రమణ జరిగినట్లు గుర్తిస్తే వెంటనే తొలగించి స్వాధీనం చేసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా ప్రభుత్వ భూములకు వాటికి రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, తాసిల్దార్ ధనుంజయులు, ఆర్ఐ, మండల సర్వేయర్, వీఆర్వోలు వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: మాల మహానాడు (పి.వి రావు) జి.చెన్నయ్య వర్గం నూతన కార్యవర్గాన్ని స్థానిక ఎన్జీఓ హోంలో కడప జిల్లా అధ్యక్షులు జేష్టాది భాస్కర్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ప్రొద్దుటూరు తాలుగా అధ్యక్షునిగా జె.మధు బాబు, పట్టణ అధ్యక్షునిగా జె.పవన్, పట్టణ మహిళా అధ్యక్షురాలుగా సింహం శాంతమ్మ, పట్టణ గౌరవ అధ్యక్షులుగా దియా సుధాకర్, పట్టణ యూత్ ప్రెసిడెంట్గా జె.స్వరూప్, పట్టణ గౌరవ ఉపాధ్యక్షునిగా జె.జన్నా, కడప జిల్లా జాయింట్ సెక్రటరీగా జి.చంద్రశేఖర్‌లను జిల్లా అధ్యక్షుడు భాస్కర్ నూతన కార్యవర్గానికి కండువా వేసి నియామక పత్రాన్ని అందజేశారు. అందరూ కలిసి కట్టుగా పోరాడాలని మాలలకు మరియు ఉప కులాలకు జిల్లాలో ఎక్కడ అన్యాయం జరిగినా ముందుండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని మరియు కడప జిల్లాలోని మండల కమిటీలు మరియు గ్రామ కమిటీలు వేసి జాతిని బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్తానని అన్నారు. తనకు అవకాశం ఇచ్చినటువంటి జాతీయ అధ్యక్షులు జి.చెన్న య్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచా నాగ మల్లేశ్వరిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి భాస్కర్, కొత్తమాస్ రాబర్ట్, విజయ్, పి.ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన టిడిపి మండల ఇన్‌చార్జి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలోని అనంతపురం గ్రామపంచాయతీలో వెలసిన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి జాతర మార్చి1, 2 తేదీల్లో అత్యంత వైభవంగా జరుగుతుంది. గంగమ్మ జాతరకి రాయలసీమలోని నాలుగు జిల్లాలు నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కిన మొక్కులు చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకుంటారని కావున భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆలయ ఈవో శ్రీనివాసులుకు టీడీపీ మండల ఇంచార్జ్ యనమల మదన్ మోహన్ తెలిపారు. త్రాగునీరు, క్యూలైన్లలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని, జాతరకు వచ్చే భక్తులకు చలువ పందిళ్ళు, స్నానపు గదులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఆలయ ఈవో శ్రీనివాసులు మాట్లాడుతూ ఇప్పటికే జాతర ఏర్పాట్లు ప్రారంభమయ్యాయని గంగమ్మ గుడికి మరమ్మతులతో పాటు అమ్మవారి ఆలయానికి రంగులు కూడా వేయడం జరుగుతుందన్నారు. జాతర ప్రారంభమయ్యే సమయానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంగరంగ వైభవంగా జాతర జరిగేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్. టి.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం రామచంద్ర , మురికినాటి రమణ , కావలి ఆంజనేయులు , సునీల్ యాదవ్ , బోసు యాదవ్ పాల్గొన్నారు.

... పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి) సభాపతి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో రైతులు సమస్యలు అధికంగా ఉన్నాయని డీకేటి, ఇనాం భూమి,ఫ్రీ హోల్డ్ భూమి మొదలు రైతుల సమస్యల పైన ఆరా తీశారు, పెండింగ్ ఫైళ్లను ఎందుకు పరిష్కరించలేదని వీఆర్వోలపై ఆగ్రహం వ్యక్తం చేశారు, రైతుల సమస్యలు సత్వరమే పరిష్కారం అవ్వాలని ఆదేశాలు జారీ చేశారు, గత ప్రభుత్వంలో రి సర్వేలో అక్కంపల్లి,బాగంపల్లి, తిమ్మసముద్రం, పెదినేనికాలువ గ్రామాలలో జరిగిందని వీటిలో రైతులు అసలు సతమతమవుతున్నారని ఇప్పుడు జరుగుతున్న పైలట్ ప్రాజెక్టు ముడుంపాడు పంచాయతీలో ఎక్కడ లోటు పాట్లు లేకుండా ప్రొఫెసర్వే సవ్యంగా జరగాలని ఆదేశించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు.

వేసవి దాహార్తిని తీరుస్తున్న కళింగర

విశాలాంధ్ర-పులివెందుల: అదిగో ఇదిగో అంటుం డగానే వేసవి రానే వచ్చింది. ఇప్పుడిప్పుడే ఎండలు కూడా కసరుతున్నాయి. ఉదయం 8గంటల నుంచే వేసవితాపం మొదలవుతోంది. ఈ వేసవిలో దప్పిక ఎక్కువగా ఉంటుంది. ఇందుకు కాస్త చన్నీటి కోసం ప్రతి ఒక్కరూ ఎదురుచూస్తారు. ఇదే సమయంలో కళింగరకాయలు రావడంతో వేసవి దాహార్తి తీరుస్తోంది. వేసవి వచ్చిందో లేదో అప్పుడే కలింగర కాయలు కూడా మార్కెట్‌లోకి వచ్చేశాయి. వేసవిలో దాహార్తిని తీర్చడంలో కలింగర కాయలు మిక్కిలి ఉపయోగపడతాయి. ఆరోగ్యానికి శ్రేయస్సు కూడా.. తీపు పదార్థం అయినప్పటికీ చక్కెర నిల్వలు తక్కువగా ఉండడంతో షుగర్ వ్యాధిగ్రస్తులు కూడా పరిమితంగా తీసుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఇవి వేసవిలో మాత్రమే లభిస్తాయి. సమయము సందర్భము రావడం తో లింగర కాయలు మార్కెట్ లో దర్శనమిస్తున్నాయి. ఎండలో దాహార్తిని తీర్చుకోవాలంటే మొదట ప్రాధాన్యం ఇచ్చేది ఎర్రని పుచ్చకాయలకే. అన్ని సీజన్లలోనూ ఇవి దొరుకుతున్నా ఈ కాలంలో లభ్యమయ్యే వాటికి నాణ్యత, రుచీ ఎక్కువ. బి విటమిన్లు, పొటాషియం పుష్కలంగా ఉండే కళింగర కాయ నుంచి ఎలక్ట్రోలైట్లు సమృద్ధిగా అందుతాయి. బి విటమిన్లు శరీరానికి శక్తినం దిస్తే.. పొటాషియం గుండెకు మేలు చేస్తుంది. వడదెబ్బ బారినపడి శరీరం నిస్తేజం అయిపోకుండా కాపాడుతుంది. వేడికి కమిలిన చర్మానికి చల్లని పుచ్చకాయ గుజ్జును రాస్తే తిరిగి చర్మం నిగారింపు సంతరించుకుంటుంది. రక్త పోటు ఉన్నవారు పుచ్చకాయ తింటే ఎంతో మేలు. ఇందులో ఉండే పొటాషియం, మెగ్నీషియంలే ఇందుకు కారణం. కళింగరలో 92 శాతం ఆల్కలైన్ వాటర్ ఉంటుంది. ఈ నీరు శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. మూత్ర పిండా లు, మూత్రనాళాల్లో ఇబ్బందులు ఉన్నవారికి పుచ్చ కాయ వరం లాంటిది. లోపలంతా గింజలతో నిండి ఉండి ఈ కర్బూజలో అనేక లాభాలు ఉన్నాయి . టొమాటో ల మాదిరిగా దీనిలో లైకోఫిన్ అనే యాంటి ఆక్సిడెంట్ ఉంటుంది. ఒక గ్రాము టమాటోలో 40 మైక్రో గ్రాములుంటే కర్బూజాలో 72 మైక్రోగ్రాములు ఉన్నది . ధరలు కూడా అనుకూలంగానే ఉన్నాయి. తొలి ఓసారిగా కళింగరకాయలు మార్కెట్‌లోకి వచ్చాయి. ముమ్ముందు వీటి ధర మరింత తగ్గే సూచన కనిపిస్తోంది. వేసవిలో కళింగర కాయలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగ పడతాయని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు.

అంగవైకల్యం కలిగిన చిన్నపిల్లల గుర్తింపు కార్యక్రమం

విశాలాంధ్ర -బద్వేలు: హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కోర్టు ఉత్తర్వులు మేరకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి వై జె పద్మశ్రీ బద్వేల్ వారి ఆధ్వర్యంలో సంవత్సరం లోపు పిల్లల అంగవైకల్యం చెవుడు మూగ ఇతర సమస్యల తో బాధపడుతున్న వారి కోసం ఇంటింటా సర్వే ప్రోగ్రాం ఈనెల 10వ తేదీ నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు 25 మంది కోర్టు పారా వాలంటీర్లను ట్రైనింగ్ ఇచ్చి సర్వేకి పంపడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం అంగవైకల్యం కలిగిన పిల్లలను హెల్త్ సెంటర్ కడప వారికి చూపించి ఉచిత వైద్యం చేయించుకునేం దుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలి పారు. డిఈఐసి హెల్త్ సెంటర్ కి సంబం ధించిన డాక్టర్లు ఫోన్ నెంబర్లు ఈ సర్వే ద్వారా తెలపటం జరుగుతుంది బద్వేల్ కోర్టు పరిధిలో ఉన్న అన్ని మండలాల్లో కార్యక్రమం అంగన్వాడి కార్యకర్తలు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు ఆశ వర్కర్లు ఏఎన్ ఎంలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అధికా రులు సచివాలయ సిబ్బంది కోర్టు వాలెంట రీలు సహకరించి సంవత్సరం లోపు చిన్న పిల్లల ఆయురారోగ్యాలతో అంగ వైకల్యం లేకుండా ఎదిగే పరిస్థితి నెలకొల్పా లని ఈ కార్యక్రమం ఈనెల 24 వరకు జరిగే ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రాణెమ్మ మృతికి సంతాపం తెలిపిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర -అట్లూరు: మండలంలోని కొండూరు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన దాసరి పల్లి రాణెమ్మ వయస్సు సుమారు (58) అట్లూరు క్రాస్ రోడ్డు లో అంగనవాడి టీచర్ గావిధులు నిర్వహిస్తుండగా అనారోగ్యంతో ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్ నాథ్ రెడ్డి రాణెమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల నుపరామర్శించి అధైర్య పడవద్దని కూటమి ప్రభుత్వం తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజ గోపాల్ రెడ్డి,బుర్రి రాజా యాదవ్, బత్తల వెంకట సుబ్బయ్య, పెద్దులపల్లి నరసింహులు, పాల్గొన్నారు.

కారు తో సహా ఎర్రచందనం స్వాధీనం

విశాలాంధ్ర-పీలేరు కారు తో సహా ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్టు చేయడం జరిగిందని పీలేరు సంచారదల నిఘా విభాగం అధికారి గురు ప్రభాకర్ తెలిపారు తమకు అందిన అర్హత సమాచారం మేరకు పీలేరు మార్గంలోని ఎం జె ఆర్ కళాశాల సమీపంలో తమ సిబ్బంది చే నిఘా ఉండగా అచట వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక కారు అతివేగంగా వచ్చుచుండడాన్ని వెంబడించి అశోక్ నగర్ కాలనీ వద్ద పట్టుకున్నా పట్టుకోవడం జరిగిందని తెలిపారు కారులోని వ్యక్తులు ఐదుగురు చీకటిలో పారిపోగా ఒకరిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు అందులో 9 ఎర్రచందనపు దొంగలు కారు విలువ సుమారు 15 లక్షలు ఉంటుందని తెలిపారు ఈ దాడిలో ఎఫ్ ఆర్ ఓ చంద్రశేఖర్ ప్రతాప్ ఎఫ్ బి ఓ కుప్పు స్వామి ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు ఫోటో రైటప్ :-కారు తో సహా ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకున్న అటవీ శాఖ అధికారులు12 పీలేరు 3)

జేఈఈ మెయిన్స్ లోశ్రీ కృష్ణారెడ్డి సిద్ధార్థ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర- మదనపల్లె : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు ప్రకటించిన జేఈఈ మెయిన్స్ లో స్థానిక ప్రశాంత్ నగర్ లోని శ్రీకృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎన్. కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఆలిండియా స్థాయిలో అత్యుత్తమ పర్సంటేజ్లు సాధించాలని "తెలిపారు. ఇందులో కె. సాయి సిద్దిక్ష 93.48 శాతం, డి.పవన్ తేజ రెడ్డి 93.28 శాతం, యెస్.స్పందన 89.77 శాతం, ఎ. వెంకటసాయి దీపక్ 89.2 శాతం మార్కులు సాధించినట్లు తెలిపారు. వీరితో పాటు 30 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్ అర్హత సాధించి శ్రీకృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాలను అత్యున్నత స్థాయిలో నిలిపారని తెలిపారు. విద్యార్థులకు అంకితభావంతో విద్యాబోధన చేసిన అధ్యాపకుల కృషిని ప్రశంసించారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

అగ్నికి ఆహుతైన మామిడి చెట్లు , కొబ్బరి చెట్లు , నేరేడు చెట్లు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలోని అనంతపురం గ్రామపంచాయతీ యనమల వాండ్ల పల్లెలో యనమల విశ్వనాథ్ అనే రైతు పొలం దగ్గర కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పొలాలగట్లకు నిప్పంటించడంతో మామిడి చెట్లు , కొబ్బరి చెట్లు , నేరేడు చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయని రైతు యనమల విశ్వనాథ్ లబో దిబో మన్నారు. ఇటువంటి సంఘటనలు చేసి రైతులకు కన్నీటిని మిగులుస్తున్న వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఆయన వాపోయారు. దాదాపుగా 10 మామిడి చెట్లు , ఆరు కొబ్బరి చెట్లు , ఐదు నేరేడు చెట్లు పూర్తిగా అగ్నికి ఆహుతై సుమారు లక్ష రూపాయలు నష్టం వాటిల్లిందని , వెంటనే ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించాలని కన్నీరు మున్నీరయ్యారు.

వైస్ ఎంపిపి కుటుంబ సభ్యులను కలసిన మాజీ మంత్రి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం రైల్వేకోడూరు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి కుటుంబ సభ్యులను కలిసి శాలువా కప్పి పూలమాలవేసి హృదయ పూర్వకంగా ఆశీర్వదించారు.ధ్వజారెడ్డి కుటుంబ సభ్యులు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ప్రత్యేక ఆహ్వానం పలికారు.మంత్రి, ధ్వజారెడ్డిని కలవడంతో రైల్వేకోడూరు నియోజకవర్గంలో సంచలనాత్మక మార్పులు రానున్నాయి.

పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలం రైతు శ్రీకాంత్ రెడ్డి పంట పొలాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్ర నాయక్ బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన ప్రతి పంటను ఆర్ ఎస్ కే సిబ్బంది ద్వారా ఈ పంట నమోదును తెలిపారు అలాగే రైతుల విశిష్ట సంఖ్యను రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ గ్రామ సహాయకుల ద్వారా పొందాలని ఆయన పేర్కొన్నారు ఈనెల 28 లోగా రైతులు తమ తమ సమీప రైతు కేంద్రాలలో నమోదు చేసుకోవాలని తెలిపారు తద్వారా పీఎం పీఎం కిసాన్ సన్మాన్ నిధి అన్నదాత సుఖీభవ వివిధ సంక్షేమ పథకాలలో లబ్ధి పొందవచ్చునని తెలిపారు కార్యక్రమంలో పీలేరు డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వైవి రమణ రావు జిల్లా కార్యాలయ ఏపీ మోహన్ మండల వ్యవసాయ శాఖ అధికారిని ఏవో రమాదేవి టి ఏ కరుణాకర్ రెడ్డి ఏఈవోలు ఇంద్ర నజీర్ వి ఏ ఏ జహీర్ జ్యోతి మాజీ సర్పంచ్ సురేంద్ర రెడ్డి రైతులు పాల్గొన్నారు

మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయండి

అధికారులకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: భక్తులకు అత్యంత భక్తి ప్రాధాన్యమైన మహాశివరాత్రి పర్వదిన మహోత్సవాల ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించి.. ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు.. జిల్లాలోని అన్ని ప్రముఖ శైవక్షేత్రాల్లో మహాశివరాత్రి ఉత్సవ నిర్వహణ ఏర్పాట్లపై.. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఏఎస్పీ ప్రకాష్ బాబు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ మల్లికార్జున ప్రసాద్ లతో కలిసి.. దేవాదాయ శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ప్రధానంగా పెండ్లిమర్రి మండలంలోని పొలతల శ్రీ మల్లీశ్వర స్వామి దేవస్థానం, సిద్దవటం మండలం వొంతాటిపల్లిలోని శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానం, బ్రహ్మంగారిమఠం మండలంలోని కందిమల్లయ్య పల్లిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం శ్రీ ఈశ్వరి దేవి మఠం ప్రొద్దుటూరు మండలం లోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం, గోపవరం మండలం లోని ఓబులం గ్రామపరిధిలో శ్రీ మల్లెం కొండేశ్వరస్వామి దేవాలయం, చాపాడు మండలం అల్లాడిపల్లిలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం, బద్వేలు మండలం లంకమల్ల గ్రామంలోని శ్రీ లంకమల్లేశ్వర స్వామి దేవాలయం లోని శ్రీ గుండాల ఈశ్వర స్వామి దేవాలయం, మైలవరం మండలంలోని అగస్తికోన లోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం, జమ్మలమడుగు మండలంలోని కన్యతీర్థం నందు గల శ్రీ ఈశ్వర స్వామి దేవాలయం, వివిన్ పల్లె మండలంలోని అనిమేల సంఘమేశ్వర స్వామి దేవస్థానం, ఖాజీపేట మండలంలోని పుల్లూరు గ్రామంలోని శ్రీ నాగేశ్వర స్వామి దేవాలయం... మొదలయిన 13 శైవక్షేత్రాల్లో లక్షలాది సంఖ్యలో భక్తులు హాజరవుతారని, వారందరికీ ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి శైవ క్షేత్రాల్లో ముఖ్యంగా ఆయా ప్రాంతాల్లో శానిటేషన్ పనులు సంబంధిత అధికారులతో సమన్వయమై పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సదరు దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎక్కడైతే భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందో ఆ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలను అధికంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉత్సవాలు జరిగే క్షేత్రాల్లో ఎక్కడా కూడా.. మద్యం అమ్మకాలు, సరఫరా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎక్సయిజ్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే అన్ని ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, 108 అంబులెన్స్ కు, అందుబాటులో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా శైవక్షేత్రాలకు అధిక సంఖ్యలో భక్తులు రానున్న సందర్భంగా ప్రతి చోటా మహిళలకు ఇబ్బంది లేకుండా పారిశుధ్యం, తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని శైవక్షేత్రాల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. అనంతర జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... మహా శివరాత్రి పండుగ సందర్భంగా అన్ని శైవక్షేత్రాలలో పోలీసు బందోబస్తు ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని, అవసరమైన చోట అధిక పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని ప్రముఖ శైవక్షేత్రాల వద్ద ఎస్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది, రెస్క్యూ టీమ్, ఫైర్ ఇంజన్ వాహనాలను అందుబాటులో ఉంచాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, ఏఎస్పి ప్రకాష్ బాబు, కడప నగర కమీషనర్ మనోజ్ రెడ్డి,కడప, జమ్మలమడుగు ఆర్డీఓలు జాన్ ఇర్విన్,సాయిశ్రీ, ఆయా దేవాలయాల ఈవోలు, చైర్మన్లు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - జమ్మలమడుగు: యోగి వేమన యూనివర్సిటీ విడుదల చేసిన పరీక్షా ఫలితాల్లో మొదటి సెమిస్టర్, థర్డ్ సెమిస్టర్, ఫిఫ్త్ సెమిస్టర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.సి.ఆర్ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో పి.లక్ష్మీదేవి 10 జిపిఏ, బి. రాజకుమారయమ్మ 9.50 జిపిఏ ఫలితాలు సాధించి యూనివర్సిటీ స్థాయిలో 1,2 వ స్థానంలో నిలిచారని తెలిపారు. మూడవ సెమిస్టర్ లో ఏ. మాధవి 10 జిపిఏ, ఎం. ప్రమీల 9.80 జిపిఏ, కే హారిక 9.80,చందు 9.80, ప్యారా చాందిని 9.60, సౌజన్య 9.60, గౌరీ మోహన్ 9.60 ఫలితాలు సాధించి యూనివర్సిటీ స్థాయిలో వరుస ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. ఐదవ సెమిస్టర్ ఫలితాల్లో పి. ప్రియాంక 8.78 జిపిఏ, మనీషా 8.6, వెంకట మాధవ్ 8.33,అబ్దుల్ కలాం 8.20,పార్థసారథి 8.22 ఫలితాలు సాధించి 100% ఉత్తీర్ణత సాధించినటువంటి ఏకైక కళాశాల జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అని ప్రిన్సిపల్ దివాకర్ రెడ్డి తెలిపారు. ఈ ఫలితాలు సాధించడం పట్ల కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. సంజీవరెడ్డి, ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్.సుధీర్ రెడ్డి, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్.రమణారెడ్డి, ఇంగ్లీష్ అధ్యాపకులు డాక్టర్.నాగేంద్ర, కామర్స్ అధ్యాపకులు డాక్టర్.శివరామకృష్ణ, గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్.వెంకటేశ్వర్లు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

యోగాతో మానసిక ప్రశాంతత

విశాలాంధ్ర- పీలేరు: యోగ సాధన ద్వారా మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ ప్రశాంతతను పొందడం ద్వారా అనేక రకాల జబ్బులను ఏ విధంగా తగ్గించుకోవచ్చు అనే అంశంపై స్థానిక షీ దివ్య యోగ విద్యాలయం కోటపల్లి రోడ్డులో నూతనంగా ప్రారంభించిన యోగా కేంద్రంలో విజయవాడ నుండి వచ్చిన ప్రముఖ యోగ మరియు ఆయుర్వేద నిపుణులు డాక్టర్ మాణిక్యేశ్వరరావు అవగాహన కల్పించడం జరిగినది అని షీ సంస్థ నిర్వాహకులు డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి మరియు సలహాదారులు రాయల సుధాకర్ రాయలు తెలిపారు. మాట్లాడుతూ నేటి సమాజంలో ఒత్తిడిని అన్ని వయసుల వారు ఎదుర్కొంటున్నారని ప్రతినిత్యం యోగలోని ప్రాణాయామ ధ్యానాలను సాధన చేయడం ద్వారా వీటిని అధిగమించి ప్రశాంతమైన జీవితాన్ని గడపగలరని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేయడం జరిగినదని తెలిపారు.అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ మమత లక్ష్మి శ్రీనివాస్ గుప్తా హాస్పిటల్ నుండి పాల్గొని అనేక రకాల జబ్బులకు మందులను వాడుతూ యోగ సాధన కూడా చేయడం వలన జబ్బులనుంచి త్వరగా కోలుకునే అవకాశం ఉందనితెలిపారు. కార్యక్రమంలో చివరిగా కుప్పం నుంచి వచ్చిన యోగా మాస్టర్ గణేష్ వివిధ రకాల ఆసనాలతో అందరిని అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో యోగసాధకులు ఆకులభాస్కర్ మదనపల్లి నుండి కిరణ్ కుమారి భువనేశ్వరి తిరుపతి నుండి మరియు వివిధ రంగాల యోగ ఔత్సాహికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు

రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

విశాలాంధ్ర – జమ్మలమడుగు: ప్రతి రైతు ఒక ప్రత్యేకమైన విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జమ్మలమడుగు మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక కన్నెలూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భూమి గల ప్రతి రైతు ఒక ప్రత్యేకమైన విశిష్ట గుర్తింపు సంఖ్యను రిజిస్ట్రేషన్ ద్వారా పొందాలన్నారు. ఇది కేంద్ర వ్యవసాయ సంక్షేమ మంత్రిత్వ శాఖ మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం అన్నారు. 11 అంకెలు గల సంఖ్య భూమి ఉన్న ప్రతి రైతుకు కేటాయించబడుతుందన్నారు. దీని ద్వారా వ్యవసాయ శాఖ సంబంధిత పథకాలు, సబ్సిడీలు, సేవలు పొందడానికి గుర్తింపుగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు అయినటువంటి పీఎం కిసాన్ సంబంధించిన అన్నదాత సుఖీభవ, పంటల బీమా, 0 వడ్డీ, యాంత్రికరణ సేవా పథకం, బిందు సేద్యం, ధాన్యం కొనుగోలు వంటి పథకాలు నేరుగా పొందేందుకు వీలు కలుగుతుందన్నారు. ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి ప్రతి రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చు అన్నారు. నమోదుకు కావలసిన పత్రాలు ఆధార్ నెంబర్, ఆధార్ అనుసంధారిత ఫోన్ నెంబర్, భూమి రికార్డుల వివరాలు, పట్టాదారు పాస్ పుస్తకం లేదా వన్ బి తీసుకుని ఆయా ఆర్ఎస్కే సిబ్బందిని కలిసి ఈ విశిష్ట సంఖ్యను పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసించాలి: సిఐ

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం: మండల కేంద్రం పరిధిలో ఉన్న స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల నందు బుధవారం కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రివర్యులు డాక్టర్ డి ఎల్ రవీంద్రారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ కే వల్లి ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ అధ్యక్షతన ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు సభ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్,విశిష్ట అతిథిగా యస్.ఆర్ శ్రీనివాసుల రెడ్డి విచ్చేశారు ఈ సందర్భంగా ఎస్సై చంద్రశేఖర్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసించాలని స్నేహపూర్వక వాతావరణం లో విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ప్రణాళికను రూపొందించుకోవాలని వీడ్కోలు అనేటువంటిది ప్రతి విద్యార్థికి కళాశాలలో తప్పనిసరి అని ఇక్కడ వీడ్కోలు పలికి మరొక కళాశాలకు ఉన్నత విద్యను అభ్యసించుటకు వెళ్లి మంచి ప్రావిణ్యత సంపాదించి జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆయన తెలియజేశారు, ఎస్ఆర్ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అందరూ కూడా కష్టపడి ఇష్టంతో చదివి మంచి మార్కులతో విజయం సాధించి మీ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇది పరీక్షల సమయం ప్రతి విద్యార్థి సమయాభావాన్ని దృష్టిలో ఉంచుకొని పరీక్షలకు సంసిద్ధమయి ఒత్తిడిని భయాన్ని దూరం చేసుకుని చక్కగా చదువుకొని పరీక్షలకు సంసిద్ధమై విజయం సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు అనంతరం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులు డాన్సులు వేస్తూ కేరింతలతో ఉత్సాహాన్ని నింపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జగన్,శారద,బాల సుబ్బయ్య,స్వప్న,తులసి,కుమారి,సందీప్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

వైకాపా తప్పులను కూటమి ప్రభుత్వంపై రుద్దడం సబబు కాదు

విశాలాంధ్ర:-మదనపల్లె : గత వైకాపా ప్రభుత్వంలో తాము చేసిన తప్పులను ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై రుద్దడం ఆ పార్టీ నాయకులు,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి తగదని బిజెపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్ పేర్కొన్నారు.బుధవారం మదనపల్లి పట్టణం,సొసైటీ కాలనీ నందుగల భాజపా కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ 2019-24 మధ్యలో వైకాపా అరాచక,రాక్షస పాలనలతో విసిగిపోయిన ప్రజలు 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి కనివిని ఎరుగని విజయాన్ని అందించారన్నారు.వైకాపా ప్రభుత్వం అవలంబించిన విధానాలతో రాష్ట్ర పరిస్థితి దయనీయంగా మారిందని, దీనిని చక్కపెట్టేందుకు ప్రధాని నరేంద్ర మోడీ,ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమన్వయంతో పనిచేస్తున్నారన్నారు.ఇకపోతే రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వైకాపా హయాంలో 17 మెడికల్ కళాశాలలకు అనుమతి ఇచ్చిందని,వాటిని రాజకీయ కక్షతో కూటమి నాయకులు అడ్డుకుంటున్నారని విమర్శించడం సిగ్గుచేటన్నారు.రాష్ట్ర వైద్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ ఎంతో సమర్థవంతంగా పనిచేస్తున్నారని,కేంద్ర పెద్దలను సంప్రదించి మెడికల్ కళాశాలల నిర్మాణం వాటి నిర్వహణపై ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారని కొనియాడారు. మదనపల్లి మెడికల్ కళాశాల నిర్మాణంలో ఎటువంటి నాణ్యత లేదని మెడికల్ అసోసియేషన్ అధికారులు ధ్రువీకరించిన విషయం ఎంపీకి తెలియదా అని ప్రశ్నించారు. 17 మెడికల్ కళాశాలలో ఇస్తున్నామని గొప్పలు చెప్పడం తప్ప నిర్మాణం చేసింది,ఒకటి లేదన్నారు.నరేంద్ర మోడీ విద్య,వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని,ఇందుకు సీఎం చంద్రబాబు సహకారం అందిస్తున్నారని స్పష్టం చేశారు.ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిపిపి విధానంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను అభివృద్ధి చేస్తామని చెప్పడం మంచి సంకేతమన్నారు.దీనిపై వైకాపా నాయకులు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారన్నారు. వారికి అధికారంపోయిన అబద్ధాలు,అవాస్తవాలు ప్రచారం చేయడం మానుకోలేదని విమర్శించారు.ఇప్పటికైనా ఇలాంటి అనవసర ఆరోపణలు చేయడం మానుకుని,రాష్ట్ర అభివృద్ధికి వైకాపా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి,బిజెపి పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్,నాయకులు బండి ఆనంద్,పిల్లస్వామి నాయక్,పూల నాగరాజు,మఠం కిరణ్ కుమార్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్టంలో మైనార్టీలకు పెద్దపీట వేసిన ఘనత

చంద్రబాబుకే దక్కుతుంది

విశాలాంధ్ర-కడప: రాష్ట్రంలో మైనారిటీలకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు జిలాని బాషా, కడప మైనార్టీ నగర అధ్యక్షుడు ఖాజా పీర్ పేర్కొన్నారు. కడప నగరంలోని మోచం పేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉర్దూ పాఠశాలలు ఎత్తి వేస్తున్నారాని దుష్ప్రచారాలు చేస్తున్నారని అయన అగ్రహం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే వైసీపీ నాయకులు బురదచాల్లే ప్రయత్నాలు చేయడం సబబు కాదన్నారు. ఉర్దూ బాషను రెండో బాషాగా తీర్చిదిద్దిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఉర్దూ పాఠశాలల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు కూడా ఇవ్వలేని పరిస్థితి దాపారించిందాన్నారు. రాష్ట్రంలో ఉర్దూ స్కూల్స్ తీసేస్తున్నారాని వైసీపీ నాయకులు దుష్ప్రచారాలు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహ్మద్ అహ్మద్ షరీఫ్ స్పందించి విద్యశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ఉర్దూ స్కూల్స్ తీసేయడం లేదని మంత్రి నారా లోకేష్ తెలపడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో నిరుద్యోగులకు బిఈడి పోస్టులను మంజూరు చేయబోతున్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యను మరింత అభివృద్ధి చేసే దిశగా పరుగులు పెడుతున్నారు.ఈ కార్యక్రమంలో , సాదక్, జి అస్లాం పాల్గొన్నారు.

రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు రిజిస్ట్రేషన్

విశాలాంధ్ర బద్వేలు: బద్వేల్ మండలం కొంగలవీడు రైతు సేవ కేంద్రంలో సొంత పొలం కలిగిన ప్రతి రైతు విశిష్ట గుర్తింపు కొరకు రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు. రైతులు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే అన్ని పథకాలను పొందాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈ కేవైసీ చేసుకొని లబ్ధి పొందాలని ఆయన తెలియజేశారు. కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకం ద్వారా లబ్ధి పొందాలంటే రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచి

ఆకలి బాధలు తీర్చండి

విశాలాంధ్ర- బద్వేలు: మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఏ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక బద్వేల్ పురపాలక సంఘ కార్యాలయం వద్ద బుధవారంబద్వేల్ మున్సిపల్ వర్కర్స్ ఏ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం మున్సిపాలిటీ మేనేజర్ సుధీర్ గారికి వినతి పత్రం అందించడం జరిగినది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న123 నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీలలో ఇంజనీరింగ్ విభాగాలైన మంచినీటి నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ, టౌన్ ప్లానింగ్ నిర్వహణ,పిట్టర్స్,మెకానిక్స్, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆఫీసు నిర్వహణ, బిల్ కలెక్టర్స్, సూపర్వైజర్స్, వాచ్మెన్, తదితర విభాగాలకు చెందిన సుమారు 13,000 మంది కార్మికులు 20 నుండి 25 ఏళు ్లగా ప్రజలకు ప్రభుత్వం తరపున సేవలందిస్తున్నారని వీరికి 2018 సంవత్సరం వరకు పారిశుద్ధ్య కార్మికులతో పాటు సమానంగా జీతాలు చెల్లించారని ప్రస్తుతం పారిశుద్ధ్య కార్మికుల కంటే తక్కువ వేతనాలు చెల్లించడం సరైనది కాదని, ప్రస్తుతం వస్తున్న 13 వేల రూపాయల వేతనంతో పెరుగుతున్న నిత్యవసర సరుకులు ధరలు, ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, అనారోగ్య ఖర్చులు అధికమవడంతో దుర్భరమైన జీవనాన్ని అనుభవిస్తూన్నరని, రాత్రింబగలు ఎండ ,వానలను లెక్కచేయక ప్రమాదకర పనులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 36 తేదీ 01-03-2024 ప్రకారం వేతనాలు పెంచాలని, నిత్యం ప్రమాదకర పరిస్థితులలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు రిస్కు అలవెన్స్ చెల్లించాలని, పనిచేసేందుకు అవసరమైన పనిముట్లు,కిట్లు, యూనిఫారం అందించాలని, అదనపు పనులు కేటాయించినప్పుడు టీఏ డీఏలు చెల్లించాలని, కాంట్రాక్ట్ వర్కర్స్ రెగ్యులైజేషన్ అండ్ యాక్ట్ 1970 ప్రకారం శాశ్వత స్వభావం కలిగి అత్యంత ప్రమాదకర విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, జీవో ఎం ఎస్ నెంబర్ 12 తేదీ 23-01-2024 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు సంక్రాంతి పండుగ బోనస్ 1,000/- రూపాయలు చెల్లించాలని, 16 రోజుల సమ్మె కాలపు ఒప్పందాల మేరకు అవసరమైన జీవోలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కాలువ నాగేంద్రబాబు, పట్టణ అధ్యక్షులు పులి శ్యామ్ ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాల హరి, సిఐటియు పట్టణ నాయకులు రాయప్ప,ఇంజనీరింగ్ కార్మికులు ప్రసాదు,నరసయ్య, ఆదినారాయణ,నాగ సుబ్బారెడ్డి,గురయ్య, నరసింహులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో శ్రీ సాయి చైతన్య ప్రభంజనం

విశాలాంధ్ర-పులివెందుల: జేఈఈ మెయిన్స్ ఫస్ట్ సెషన్ ఫలితాలలో శ్రీ సాయి చైతన్య జూనియర్ కాలేజ్ ప్రభంజ నం సృష్టించింది. పులివెందుల పట్టణంలో మరి ఏ కాలేజీ సాధించలేని ఫలితాలను సాధించుటలో అగ్రగామిగా నిలుస్తున్న దని గర్వంగా చెబుతున్నట్లు కరస్పాం డెంటు నారా యణరెడ్డి తెలిపారు. శ్రీ సాయి చైతన్య జూనియర్ కాలేజీ జేఈఈ మెయిన్స్ నందు ఎస్. హర్షద్ అలీ (హెచ్‌టీనం. 25 0310675646)కి 90. 38 పర్సంటైల్ తో పులివెం దులలో టౌన్ టాపర్ నిలిచినందుకు కళాశాల ప్రిన్సిపల్ గంగిరెడ్డి,లక్ష్మీనారాయణ , మహేంద్ర,అధ్యాపక బృందం అభినందించింది నారాయణరెడ్డి ,డైరెక్టర్ నీరజలు మాట్లా డుతూ భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలను ఐఐటి, జేఈఈ మెయిన్స్, నీట్ లలో సాధించడానికి విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించేందుకు 2025 -2026 విద్యా సంవత్సరం నుండి నూతన విద్యా విధానంలో భాగంగా బాలబాలికలకు వేర్వేరు క్యాంపస్, హాస్టల్ వసతితో ఆకాశ్ విద్యాసంస్థల వారి అనుసంధానంతో కోచింగ్ ఇప్పించి మంచి రిజల్ట్ తెప్పించడానికి కృషి చేస్తామని తెలిపారు.

రిమ్స్ సర్జరీ విభాగంలో అరుదైన శస్త్ర చికిత్స

విశాలాంధ్ర-కడప: కడప లోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ రిమ్స్ జనరల్ సర్జరీ విభాగంలో అరుదైన శస్త్ర చికిత్స చేశామని ఆ విభాగం విభాగాధిపతి డాక్టర్ వాణి పేర్కొన్నారు. వారు మాట్లాడు తూ రాయచోటికి చెందిన యూసఫ్ 25 సంవత్సరములు కడుపు ఉబ్బరం మరియు నొప్పితో బాధపడుతూ రిమ్స్ లోని శాస్త్ర చికిత్స ఓపి కి వచ్చారు.ఆ విభాగం డాక్టర్లు పరీక్షించి కడుపు లోపల పెద్ద కణితి ఉందని నిర్ధారించారు. శాస్త్ర చికిత్స విభాగాధిపతి డాక్టర్ వాణి ఆద్వర్యంలో వైద్య బృందము రెండు గంటలపాటు శ్రమించి 6కేజీల కణితిని తొలగించినట్లు తెలిపారు. ఈ అరుదైన ఆపరేషన్ చేసినందుకు శస్త్ర చికిత్స విభాగాన్ని మరియు మత్తు వైద్య బృందాన్ని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సురేఖ అభినందించారు.

జాతీయ రహదారిలో గుంతలు పూడ్చి ప్రమాదాలను నివారించండి :ఎమ్మెల్యే

విశాలాంధ్ర రైల్వేకోడూరు: జాతీయ రహదారిలో గుంతలు పూడ్చి ప్రమా దాలను నివారించాలని రైల్వే కోడూరు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ బుధవారం విజయవాడలోని ప్రధాన కార్యాలయంలో నేషనల్ హైవే ప్రధాన అధికారి ఆర్ కె సింగ్ కు పూర్తి వివరాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.716 నెంబరు గల కడప రేణిగుంట జాతీయ రహదారిలో వాహ నలా సంఖ్య పెరిగిపోయిందన్నారు. జాతీయ రహదారిలో గుంతలను పూర్తి స్థాయిలో పూడ్చక పోవడం వలన నిత్యం ప్రమాదాలు పెరిగిపోయి అనేక మంది ప్రాణాలు కోల్పోతు న్నారన్నారు. జాతీయ రహదారిలో బిటి రోడ్డు ఇంకో లేయర్ వేసి ప్రమాదాలను తప్పించాలని కోరారు. జరుగుతున్న అరకొర రోడ్డు పనులు కూడ నత్తనడకన సాగుతున్నాయ న్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఎంపి,మాజీ ఎమ్మెల్యే రోడ్ల గురించి పట్టించుకోలే దన్నారు.2022 లో టెండర్ ప్రక్రియ పూర్తి చేసినా పనులు మొదలు పెట్టలేదన్నారు.త్వరిత గతిన జాతీయ రహదారిలో సుదూర ప్రాంతాల నుంచి రవాణా చేసే వారికి ఇబ్బందులు లేకుండా గుంతలు పూడ్చి ప్రమాదాలను నివారించాలని కోరారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ వెంట చిట్వేల్ మండలం రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన వెంకట్ రెడ్డి సిద్ధార్థ విద్యార్థులు

పట్టణంలో వరుసగా మొదటి ఐదు స్థానాలు కైవసం

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లె పట్టణంలోని వెంకట రెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్ లో మెరిశారు. ఉత్తమ ప్రతిభ కన బర్చి అత్యంత మెరుగైన పర్సం టేల్స్ తో మదనపల్లె పట్టణంలోనే మొదటి ఐదు స్థానాలను కైవసం చేసుకు న్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడం లో వెంకట్ రెడ్డి సిద్ధార్థ కళాశాల ముందుంటుందన్నారు. అందుకు నిదర్శనమే జేఈఈ మెయిన్స్ లో పట్టణంలోనే మొదటి ఐదు స్థానాలను కైవసం చేసుకోవడం జరిగిం దన్నారు. కళా శాలకు చెందిన తనుశ్రీ 93.88 శాతం పర్సం టైల్ తో పట్టణం లోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా, దేదీప్య సాయి 93.66 శాతం పర్సంటైల్ తో రెండవ స్థానం, మిథున్ హరి హరన్ 88.83 శాతం పర్సంటైల్ తో మూడో స్థానం, మహమ్మద్ సోహైల్ 85.38 శాతం పర్సంటైల్ తో నాలుగవ స్థానం, మోక్షజ్ఞ రెడ్డి 80.30 శాతం పర్సంటైల్ తో 5వ స్థానాన్ని కైవసం చేసుకొని విజయఢంకా మోగించా రన్నారు. విద్యార్థులకు అంకితభావంతో విద్యా బోధన చేసిన అధ్యాపకుల కృషిని ఈ సందర్భంగా ప్రశంసించారు. విద్యా ర్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

కూటమి ప్రభుత్వంలోనే విద్యారంగానికి అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర-పులివెందుల: కూటమి ప్రభుత్వంలోనే విద్యా రంగానికి అధిక ప్రాధాన్యతని స్తున్నారని ఎమ్మెల్సీ రామ గోపాల్‌రెడ్డి సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి పేర్కొన్నారు. మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లి బిసి వసతిగృహ సముదా యంలో బుధవారం ఆమె పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారన్నారు. ఈ సందర్భంగా బాలికల పాఠశాలలో కాంపౌండ్ వాల్,నీటి బోర్ కు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి చొరవతో నల్లపురెడ్డిపల్లి లో బాలికల వసతి గృహం మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించారన్నారు. బిసి బాలికల వసతి గృహం కాం పౌండ్ వాల్, నీటి బోర్ పంపునకు, టాయిలెట్స్ మరమ్మ త్తుల, కిటికీ, మెస్‌ల కోసం, డోర్ రిపేర్ల కోసం, ఫ్యాన్లు, కాంపౌండ్ వాల్ చుట్టూ వీధి లైట్లు, చిన్న చిన్న మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతుందని మండిపడ్డారు. నిర్వీర్యమైన విద్యావ్యవస్థను చక్కదిద్దేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నార న్నారు. హాస్టల్లో చదివే ప్రతి విద్యార్థి రక్షణ ఉపాధ్యాయులు, సిబ్బందిపై బాధ్యత ఉందన్నా రు. మీ మీద నమ్మకంతో విద్యార్థుల తల్లితండ్రులు హాస్టళ్లకు పంపుతున్నారన్నారు. వారిని కంటికి రెప్పలా చూసుకోవలసిన బాధ్యత మీదని ఆమె పేర్కొన్నారు. భోజనం, త్రాగునీరు, వసతుల ఏర్పాట్ల లో రాజీ పడొద్దని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యతన్నా రు. మీకు ఏ అవసరం వచ్చినా... ఏం కావాలన్నా... నాకు ఒక్క కాల్ చేస్తే మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని విద్యార్థులకు ఆమె హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యువో రామాంజనేయులు, వార్డెన్ లింగాల సుజాత, నాయకులు శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి, గంగిరెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, మహేశ్వర్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, కందుకూరి మహేష్, వల్లెపు రమేష్, మేకల హరీష్, నల్లపురెడ్డి పల్లె టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలకు సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు కల్పించాలి

డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ నిరసన

విశాలాంధ్ర- కడప రూరల్ : ఉమ్మడి కడప జిల్లాలో (గ్రేడ్ 3 ఏఎన్ఎం)ఎంపిహెచ్ఎఫ్ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ ఫీమేల్ ఖాళీగా ఉన్నాను 144 పోస్టులకు సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జి వేణుగోపాల్, ఏఎన్ఎంల యూనియన్ నాయకురాలు కమాల్బీ లు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో సచివాలయ రెండవ ఏఎన్ఎం లతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 144 మందికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జరుపుతున్న కౌన్సిలింగ్ ను తక్షణమే నిలుపదల చేసి రద్దుచేసి మెరిట్ ప్రాతిపదిక కాకుండా సీనియారిటీ ప్రాతిపదికన కౌన్సిలింగ్ నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ శాఖ, ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాలను పాటించానే సచివాలయ ఏఎన్ఎం లపై ఇరువురు శాఖలు ఒకే సమయంలో పనిభారం మోపే విధానాలను విరమించుకోవాలని వైద్య ఆరోగ్యశాఖలోనే విలీనం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యశాఖ అధికారులు అలవెన్సు అడుగుతే మాకు సంబంధం లేదని చెప్పడం బాధాకరంగా ఉందన్నారు. గతంలో పర్మనెంట్ చేసే సందర్భంలోనూ కంటి వెలుగు సర్వే చూపించి ఒక నెల సీనియారిటీ కోల్పోవాల్సి వచ్చిందని గుర్తు చేశారు. నిరసన అనంతరం జిల్లా డీఎంహెచ్ఓ నాగరాజు గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా, నగర అధ్యక్ష కార్యదర్శులు పి. సుబ్బరాయుడు, జీ.మద్దిలేటి జిల్లా నాయకులు పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ మొదటి ర్యాంకును సాధించిన మేధాడిగ్రీ కళాశాల ఆణిముత్యాలు

విశాలాంధ్ర - మైదుకూరు: యోగి వేమన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ రెగ్యులర్ మొదటి, మూడవ , ఐదవ సెమిస్టర్ ఫలితాలలో మేధా డిగ్రీ కళాశాల విద్యార్థులు పదికి పది మార్కులు సాధించి యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ ర్యాంక్ లో నిలిచి తమ సత్తా చాటారని కళాశాల చైర్మన్ చెన్నంశెట్టి నరసింహులు తెలిపారు. మంగళవారం కళాశాలలో నిర్వహిం చిన సమావేశానికి హాజరై విద్యార్థుల ను అభినందించారు. బి జెడ్ సి గ్రూప్ లో యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన మా విద్యార్థిని బి వైష్ణవి (10/10), తో పాటు పలువురు విద్యార్థులు ఉత్తమ శ్రేణి ఫలితాలు సాధించడం పట్ల అభినందనలు పొందారు. ఈ కార్యక్రమంలలో ప్రిన్సిపాల్ శెట్టి శ్రీనివాసులు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

బీసీ రుణాల దరఖాస్తుకు గడువు పెంపు

విశాలాంధ్ర- అట్లూరు: బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఈనెల 15 వరకు రుణాలు దరఖాస్తు పొడిగించిందని ఎంపీడీవో భాస్కర్ బాబు తెలిపారు. ఈ సదవకాశాన్ని అర్హులైన బిసి,ఇబిసి, ఈడబ్ల్యూఎస్, కాపు, బలిజ, తెగ మరియు ఒంటరి కులములకు చెందిన లబ్ధిదారులకు తెలియజేయడమైనదని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంక్ అనుసంధానంతో సబ్సిడీతో కూడిన రుణములకు సంబంధించి అర్హత కలిగిన లబ్ధిదారులు నెట్ సెంటర్ లలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు పూర్తి చేసి పంపించాలన్నారు.

శివ భక్తుల భిక్షాటన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మహా పాశస్త్యం కలిగిన శివ భక్తుల భిక్షాటన బుధవారం నాడు ప్రొద్దుటూరులో ప్రారంభమైంది. మూడు రోజుల పాటు సాగే ఈ కార్యక్రమం స్థానిక రామేశ్వరం ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం నుండి ఆరంభమై గాంధీ రోడ్డు, జమ్మలమడుగు రోడ్డు, శివాలయం వీధి వరకు సాగింది. దాదాపు 40మందికి పైగా శివ భక్తులు పాల్గొన్న ఈ భిక్షాటన శివాలయంతో ముగిసింది. ఈ సందర్భంగా శివ భక్తులు మాట్లాడుతూ పరమేశ్వరుడు అప్పట్లో లోక కళ్యాణం కోసం నిర్వహించిన విశయాన్ని గుర్తు చేస్తూ అదే సంప్రదాయాన్ని నిర్వహించినట్లు తెలిపారు. 23ఏళ్లుగా ఈ క్రతువును జరుపుతున్నట్లు వివరించారు. శివదీక్ష 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ భిక్షాటన నిర్వహించినట్లు తెలిపారు. భక్తుల ద్వారా వసూలైన డబ్బులను స్వామి వారి అన్నదానం, హోమాలకు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.శ్రీనివాసులు, శివ భక్తులు బృందం పాల్గొన్నారు.